అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 181. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.03.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?:కిషన్‌రెడ్డి

అమృత్ తెలంగాణ: కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి తర్వాత మరచిపోయారని అన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఆమోదించారు తప్పితే, బీసీల బాగు కోరి కాదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46 శాతం అని చెబుతున్నప్పుడు మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు. సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండేనని, దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందోనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. బీసీ జాతీయ కమిషన్‌కు రాజ్యాంగబద్ధతను కల్పించింది

## 2500 కేజీల నార్కోటిక్స్ స్వాధీనం

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: పశ్చిమ హిందూ మహాసముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న భారత నావికాదళ యుద్ధనౌక ఐఎన్ఎస్ తర్కాష్ ఇటీవల అక్రమంగా రవాణా చేస్తున్న 2500 కేజీలకు పైగా నార్కోటిక్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని భారత నావికా దళం బుధవారం ప్రకటించింది. మార్చి 31న పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో భారత నేవీ పి81 విమానం నుంచి వచ్చిన నిఘా సమాచారంతో అనుమానాస్పద నౌకలో ఐఎన్ఎస్ తర్కాష్ సిబ్బంది సోదాలు నిర్వహించారు. మెరైన్ కమాండోలతో కూడిన ఒక ప్రత్యేక బోర్డింగ్ బృందం అనుమానిత నౌకలోకి ప్రవేశించి క్షుణ్ణంగా తనిఖీలు చేసి సీల్ చేసి ఉన్న అనేక ప్యాకెట్లను కనుగొంది. వీటిల్లో 2386 కేజీల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో పాటు మరింత మాదకద్రవ్యాలను గుర్తించింది. దీంతో అనుమానాస్పద నౌకను, అందులోని వ్యక్తులను ఐఎన్ఎస్ తర్కాష్ అదుపులోకి తీసుకుంది. దీనిపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు భారత నావికా దళం తెలిపింది.

# భూములు అమ్మితే ఖబర్దార్..
# మేము రక్షణగా ఉంటాం:ఎంపి ఈటల





హైదరాబాద్ అమృత్ తెలంగాణ: సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సియూ) భూముల జోలికి వస్తే ఖబర్ధార్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఆ భూములకు తాము రక్షణగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఢిల్లీలో బుధవారం భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులంతా ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలందరూ కూడా ఢిల్లీకి వచ్చారు. అంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానంతో వచ్చిన భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1969లో మా రాష్ట్రం మాకు కావాలని తెలంగాణ సమాజం, విద్యార్థిలోకం ఆనాడు ఉద్యమాలు చేసిందని తెలిపారు. 369 మంది విద్యార్థులను ఆనాటి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని గుర్తు చేశారు. ఆ విద్యార్థుల త్యాగ ఫలితంగా 6 పాయింట్ ఫార్ములాలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని ఈటల గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భూములు అమ్మకపోతే ఒక్క రోజు కూడా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి లేదని చెప్పి యూనివర్సిటీ భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. 400 ఎకరాల భూమిని 40 వేల కోట్లకు అమ్మి సర్కారు నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగట్టిందని దుయ్యబట్టారు. యూనివర్సిటీ అధికారులు, విద్యార్థులు ఇందుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు కట్టడానికి కనీసం స్మశాన వాటికలకు కూడా హైదరాబాద్‌లో స్థలం దొరకడం లేదని, ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారవద్దు కాంక్రీట్ జంగిల్‌గా హైదరాబాద్‌ను చేయవద్దని విద్యార్థులు మొక్కవోని ధైర్యంతో ఆందోళన చేస్తుంటే వారి మీద ప్రభుత్వం పోలీసుల్ని ఉసిగొల్పి దాడులు చేసి విద్యార్థుల రక్తం కళ్ల చూస్తున్నారని మండిపడ్డారు. వందల బుల్డోజర్లతో చెట్లను కూల్చివేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.

# ఎలా ముందుకెళ్దాం?



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కంచ గచ్చి బౌలి భూములపై ప్రభుత్వానికి ఉన్న హ క్కులు, వాటిపై ప్రభుత్వ ప్రణాళికలతో పా టు ఈ అంశంలో ప్రభుత్వం ఎలా వ్యవ హ రించాలన్న అంశంపై మంత్రులకు సిఎం రేవంత్‌రెడ్డి కీలక దిశానిర్దేశం చేశారు. హై దరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీ పంలోని కంచ గచ్చిబౌలి భూములపై వి ద్యార్థులు, రాజకీయ పార్టీల ఆందోళన చే స్తున్న నేపథ్యంలో సిఎంరేవంత్‌రెడ్డి మంగ ళవారం సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికా రులతో సిఎం భేటీ అయ్యారు. హెచ్‌సి యూలో విద్యార్థి సంఘ నేతలను రెచ్చగొట్టి ఈ ఆందోళనలు చేస్తున్నారన్న అభిపాయం ఈ భేటీలో వ్యక్తమైంది. దీనిపై వ్యవహరిం చాల్సిన తీరు, ప్రజల్లోకి తప్పుడు సమాచా రం వెళ్లకుండా ఏం చేయాలన్న దానిపై సిఎం మంత్రులకు వివరించారు.

# రెచ్చిపోయిన ఖాకీలు - విద్యార్థులపై లాఠీఛార్జి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: 400 ఎకరాల యూనివర్సిటీ భూములను కాపాడుకోవడానికి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రతాపం చూపించారు. ప్రొఫెసర్లతో కలిసి ధర్నా చేస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యార్థులపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఈస్ట్ క్యాంపస్ వైపు వెళ్లే విద్యార్థులపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. అంబేద్కర్ ఆడిటోరియం నుండి ఈస్ట్ క్యాంపస్ మీదుగా ర్యాలీగా వెలుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీలతో విచక్షణారహితంగా దాడి చేశారు. భారీ బందోబస్తుతో యూనివర్సిటీ ప్రధాన గేట్ ముందు వందల సంఖ్యలో పోలీసు బలగాలు మోహరించగా, యూనివర్సిటీ లోపాల కూడా అదే తరహాలో పోలీసు బలగాలను మోహరించి విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు దిగారు. విద్యార్థులు బయటకు వెళ్లకుండా, బయట నుండి వచ్చే విద్యార్థులను సైతం లోపాలకి రానివ్వకుండా కఠినంగా వ్యవహరిస్తున్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులుగా మమ్మల్ని గుర్తించకుండా నేరస్థులుగా, టెర్రరిస్టులుగా పోలీసులు భావిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పోలీసులను, బుల్డోజర్లను వెనక్కి తీసుకోవాలని, క్యాంపస్ భూములను యూనివర్సిటీ పేరిపై రిజిస్ట్రేషన్ చేయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ: అమిత్ షా



న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని.. వక్ఫ్ బిల్ల అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే అని చెప్పారు. కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని దుయ్యబట్టారు. తెలంగాణ, హరియాణా, యూపి వంటి అనేక రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే.. ఎలాంటి ఇబ్బంది లేదు కానీ.. అక్రమాలకు ఉపయోగిస్తేనే.. చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదని అన్నారు. ఈ బిల్లులో ముస్లిమేతరులకు చోటు లేదని.. వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి తోడ్పడుతుందని.. వక్ఫ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

# మాజీ సీఎం లాలూకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

అమృత్ తెలంగాణ: బిహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అస్వస్థతకు గురయ్యారు. బుధవారం పాట్నా విమానాశ్రయానికి తరలిస్తుండగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం 4.05 గంటలకు ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానం ఎక్కాల్సిన ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలుస్తోంది.


గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న లాలూ ప్రసాద్ రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం వైద్య నిపుణులు ఆయన పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. అధునాతన చికిత్స కోసం ఆయనను ఎయిర్ అంబులెన్స్ ద్వారా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించే అవకాశం ఉంది.

# ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా - పాల్గొన్న రేవంత్



అమృత్ తెలంగాణ: ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర బిసి సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. 42 శాతం రిజర్వేషన్లే లక్ష్యంగా ఢిల్లీలో బిసిలు పోరుగర్జన నిర్వహించారు. బిసి రిజర్వేషన్లకు పార్లమెంటులో చట్టబద్ధత కోసం బిసి సంఘాలు పోరాటం చేస్తున్నాయి. బిసి పోరు గర్జనకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరం కానున్నాయి. ఈ మహాధర్నాకు రావాలని బిజెపి, బిఆర్ఎస్‌ను బిసి సంఘాలు ఆహ్వానించాయి. బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లపై బిజెపిది ద్వంద వైఖరి అని తెలంగాణ బిసి సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మహాధర్నాలో ఇండియా కూటమి నేతలు, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు.

# ప్రియుడి కోసం కన్నపేగులను చిదిమింది



అమృత్ తెలంగాణ: ప్రియుడిని పెళ్లి చేసుకునేందుకు తన కన్నబిడ్డలను కడతేర్చిన తల్లిని, ఆమె ప్రియుడిని పోలీసులు అరెస్టు చేశారు. సంచలనం సృష్టించిన ఈ అమానవీయ ఘటనకు సంబంధించి సంగారెడ్డి జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అమీన్‌పూర్ రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న అవురింతల చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతని భార్య రజిత (లావణ్య) ప్రయివేట్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తోంది. 2013లో వీరికి వివాహం జరిగింది. తనకంటే 20 ఏళ్లు పెద్దవాడైన చెన్నయ్యతో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో రజితకు పెద్దలు వివాహం జరిపించారు. దీంతో ఆమె నాటి నుంచే భర్త పట్ల అయిష్టతతో ఉంది. దంపతుల మధ్య తరచుగా గొడవలు జరిగేవి. వీరికి సాయికృష్ణ (12), మధుప్రియ(10), గౌతమ్ (8) అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆరు నెలల క్రితం రజిత పదో తరగతి క్లాస్‌మేట్స్ అంతా కలిసి గెట్ టుగెదర్ జరుపుదామని ప్లాన్ వేశారు. ఈ క్రమంలో తన పదోతరగతి క్లాస్‌మేట్ అయిన శివ అనే యువకుడితో ఆమెకు స్నేహం మరింతగా ఏర్పడి, అది రోజూ చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడేవారు. చాలాసార్లు వారిద్దరూ శారీరకంగా కలిశారు. శివ కలిసినప్పటి నుంచి తన జీవితం ఆనందంగా ఉందని, అతనికి పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా పెళ్లి చేసుకోవాలనుకుంది. అదే విషయం శివతో ప్రస్తావించగా..'నీకు పెళ్లి కాకుండా ఉంటే, పిల్లలు లేకుండా ఉంటే, ఒంటరిగా తనతో వస్తానంటే కచ్చితంగా పెళ్లి చేసుకుంటాను' అని చెప్పాడు. శివను పెళ్లి చేసుకోవాలంటే తన పిల్లలను అడ్డు తొలగించుకోవాలని రజిత నిర్ణయించుకుని, గత నెల 27వ తేదీ సాయంత్రం తన పిల్లలను చంపుతున్నానని శివకు సమాచారం ఇచ్చింది. పిల్లలను త్వరగా చంపేయాలని అతను చెప్పడంతో ఆమె సరే అంది. అదేరోజు రాత్రి 10 గంటలకు తన భర్త ట్యాంకర్ తీసుకుని వెళ్లగా, ఇదే అదనుగా భావించి తన ముగ్గురు పిల్లలను చంపేసింది. ముక్కు, మూతిపై టవల్ వేసి, చేతితో గట్టిగా అదిమి పట్టుకొని, ఊపిరాడకుండా చేసి పిల్లలను కడతేర్చింది. ఈ మేరకు పోలీస్‌ల దర్యాప్తులో ఈ విషయమంతా తేలింది. ప్రియుడిని పెళ్లి చేసుకునేందుకు కన్నపాశాలనే కడతేర్చిన తీరు తలదించుకునేలా చేసింది. రజిత, శివ కలిసి కుట్ర పన్ని ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపారని రుజువు కావడంతో నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలిస్తామని ఎస్‌పి చెప్పారు. మీడియా సమావేశంలో పటాన్‌చెరు డిఎస్‌పి రవీందర్‌రెడ్డి, అమీనన్ పూర్ ఇన్‌స్పెక్టర్ నరేష్, డిఐ రాజు, ఎస్‌ఐ సోమేశ్వరి పాల్గొన్నారు.

# నాగబాబుకు చిరంజీవి అభినందనలు



అమృత్ తెలంగాణ: మెగా బ్రదర్, జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు.. తన అన్నయ్య చిరంజీవిని కలిశారు. ఈ సందర్భంగా చిరు.. తన తమ్ముడికి పూల దండ వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దిగిన ఫోటోను సోషల్ మీడియాలో చిరంజీవి.. అభిమానులతో పంచుకున్నారు. అంతకుముందు వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబును జనసేన ఎమ్మెల్సీ నాగబాబు భార్యతో సహా కలిశారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం అనంతరం సీఎంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాగబాబును శాలువా కప్పి సీఎం సత్కరించారు. కాగా.. ఏపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన నేత కొణిదల నాగబాబు, బీజేపీ నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఇద్దరు నేతలతో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఎమ్మెల్సీలుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేయించారు.

# హెచ్‌సియూ భూములు కాపాడిందే
# బిఆర్ఎస్: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సియూ) భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూములను కాపాడింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోవద్దనే ఉద్దేశంతో బిఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని, ఆ భూముల పరిరక్షణకు కెసిఆర్ ఆదేశాల మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని, సిఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోవడం వల్లే 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారని ఆరోపించారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం వితండవాదం చేస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలని కోరారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణం పై ఎంత వత్తిడి పెరుగుతుందో ప్రభుత్వం గుర్తించాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆమె స్పష్టం చేశారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని డిమాండ్ చేశారు. మై హోమ్ రామేశ్వరరావు బిజెపికి అనుగుడు కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యం చేయడంలేదని విమర్శించారు. పేదలు, మూగజీవులు ఉంటే బుల్డోజర్లను ప్రయోగిస్తారు కానీ, పెద్దవాళ్లనేమో ముట్టుకోరా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.

# ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన మాజీ మంత్రి జోగు రామన్న మరియు అఖిలపక్షం నాయకులు

అమృత్ తెలంగాణ ఢిల్లీ బ్యూరో ఇంచార్జ్ : ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్దరణ కోసం CCI సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మలిదశ ఉద్యమంలో భాగంగా ఈ రోజు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి HD కుమార స్వామి మాజీ మంత్రి జోగు రామన్న మరియు రాజ్యసభ BRS ఫ్లోర్ లీడర్ సురేష్ రెడ్డి ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర , దామోదర రావు (రాజ్యసభ సభ్యులు) మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ ఆధ్వర్యంలో CCI సాధన కమిటీ మంత్రి పార్లమెంట్ లోగల తన చాంబార్ లో కలిసి వినతిపత్రం అందించి CCI పరిశ్రమ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో గత BRS ప్రభుత్వం ఆదిలాబాద్ సిమెంట్ విషయంలో కేంద్రానికి అనేకసార్లు విన్నవించడం జరుగింది. మాజీ ముఖ్యమంత్రి KCR మరియు తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి KTR మాజీ అటవీ శాఖ మంత్రి జోగు రామన్న అనేకసార్లు ఢిల్లీకి వచ్చి నాటి కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కలవడం జరుగింది ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్దరణ జిల్లా ప్రజల చిరకాల వాంఛ. గత 2018 మరియు ఎన్నికల్లో బీజేపీ mp మరియు MLA ఎన్నికల్లో గెలిపిస్తే CCI ప్రారంస్తామని అమిత్, మోడీ, హన్సరాజ్ గంగారాం హయరే మరియు మోడీ కూడ హామీ ఇచ్చారు. CCI ప్రారంభం కొసం జిల్లా ప్రజలు CCI సాధన కమిటీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు కొనసాగుతున్నవి మా జిల్లా అభివృద్ధి కోసం CCI తిరిగి ప్రారంభించాలని కోరారు ఈ సందర్బంగా కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి గారు స్పందించి ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ విషయంలో నాకు కొంత సమయం ఇవ్వండి తప్పకుండ పరిశ్రమ తిరిగి ప్రారంభించడానికి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. CCI సాధన కమిటీ బృందం తో మంత్రి గారు అరగంట ఓపిగ్గా సమయం ఇచ్చి సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమం లో CCI సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో – కన్వీనర్ విజ్జగిరి నారాయణ,ల అరుణ్ కుమార్, గుడిపెల్లి నగేష్, లోకారి పోశెట్టి, కొండ రమేష్, భామన్ జగన్, సిర్ర దేవేందర్, వెంకట నారాయణ, బొల్లు ఈశ్వర్, విట్టల్, బొజ్జ ఆశన్న, దర్శనాల నగేష్, మనోజ్ పాల్గొన్నారు



కేంద్రమంత్రి కుమారస్వామి వినతి పత్రం ఇస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న మరియు అఖిలపక్షం నాయకులు

# సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఏప్రిల్ 2 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం కౌట్ల. బి గ్రామానికి చెందిన అయిరచిన్నయ్య, కు గుండె శాస్త్ర చికిత్స ఆపరేషన్ కొరకు ముఖ్య మంత్రి సహాయ నిధి 54,000 రూపాయలు కౌట్ల. బి గ్రామం లో బాధితుడికి మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య, సారంగాపూర్ మార్కెట్ డైరెక్టర్ లు కొత్త కాపు పోతారెడ్డి, అహ్మద్ ముక్తార్, సాదప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ మండల కాంగ్రెస్ నాయకులు అయిర భోజ రెడ్డి, బట్టు భోజన్న, అట్లా ముత్యం రెడ్డి ఉన్నారు



సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన మాజీ జెడ్పిటిస

# రాంపూర్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

## కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి,

నిర్మల్ జిల్లా నర్సాపూర్, జి రాంపూర్ ఏప్రిల్ 2 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని రాంపూర్ లో బుధవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి, పాల్గొనీ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడికి ఉద్యోగ రాజ్యాంగ అవకాశాలు దక్కుతున్నాయని ఈ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర ఆర్ఎస్ఎస్ బిజెపి చేస్తున్నాయని ఈ విషయం ప్రతి పౌరుడికి తెలియాలని జరిగినటువంటి కార్యక్రమం ప్రతి గ్రామం లో జరపి రాజ్యాంగానీ రక్షించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలొ మాజీ సర్పంచ్ సురకంటి గోవింద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రవి, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, ఉమామహేశ్వర్, పి రాజు, రావుల చిన్నయ్య, మంత్రి సుభాష్, మంత్రి ఆశన్న, పిప్పెర భోజన్న, ఎం ఎండి ఫైహిం, ప్రణవ్ కుమార్, మంత్రి శివన్న, సయ్యద్ ఇర్ఫాన్, మౌలానా, దండ్ల ఎల్లన్న, మంతెన ప్రవీణ్, మంత్రి శ్రీనివాస్,, , పాల్గొన్నారు



రాంపూర్ లో జై బాపు జై భీమ్ జై సమిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు,

# కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315,వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు,





శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా సర్ధార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బిసి వెల్ఫేర్ అధికారి రాజలింగు , బిసి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అరుదైన ఖనిజాలపై అమెరికా డేగకన్ను




అమృత్ తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత అరుదైన ఖనిజ నిక్షేపాలున్న ఉక్రేయిన్‌లోని కొన్ని ప్రాంతాలపై అగ్రరాజ్యం కన్ను పడింది. అంటే అవుననే చెప్పాల్సి వస్తుంది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూ భాగాలలో ఈ అరుదైన నిక్షేపాలు నిగూఢంగా ఉన్నాయి. ఇటీవలి కాలం వరకు ఈ అరుదైన ఖనిజ నిక్షేపాలు ఉన్నట్టు తెలిసేది కాదు. వ్యవసాయ భూములుగానే ఉక్రేయిన్ భూభాగాలుండేవి. పెద్ద రాతి నిక్షేపాలు ఈ ప్రాంతంలోఉన్నట్లు గుర్తించిన తర్వాత అగ్రరాజ్యం ఆసక్తి పెరిగి పోయింది. ఇప్పటి వరకు చైనా అరుదైన ఖనిజాలను ప్రాసెస్ చేసే పనిలో ఉండటంతో ఈ రంగంలో చైనా ప్రాధాన్యతను అమెరికా అంగీకరించటంలేదు. నిజానికి ఈ నిక్షేపాలను వెలికి తీయటం, శుద్ధి చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని. అసలు ఈ నిక్షేపాలు వెలికి తీతే అధిక వ్యవ ప్రయాసలతో కూడినదని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ అమెరికా ఆశలను వదులుకోవడంలేదు. రష్యా కూడా అమెరికా ఆసక్తిని గుర్తించి ఒప్పుకోలు సందేశాన్ని పంపింది. అంటే అసలు భూభాగాలు ఉక్రెయిన్‌వి. ఖనిజ నిక్షేపాలను కోరుకొంటున్నది. అమెరికా అంగీకారం తెలిపింది రష్యా

అత్తసొమ్మును అల్లుడు దానం చేసినట్టు!

అమెరికా 300 నుంచి 500 బిలియన్ డాలర్ల సాయం ఉక్రెయిన్‌కు ఇచ్చిందని దానికి బదులుగా ఉక్రెయిన్ ఖనిజ నిక్షేపాలను 50% మేర రాయితీతో ఇవ్వాలని అమెరికా ప్రతిపాదన ఈ అరుదైన ఖనిజ నిక్షేపాలలో బ్యాటరీలు, ఎలక్ట్రిక్ కార్లు, ఆధునిక ఆయుధాలు, సైనిక పరికరాలు మొదలైన వాటి తయారీలో కీలకం! ఇప్పటి వరకు చైనా ఈ అరుదైన ఖనిజాలపై ఆధిపత్యం కలిగి ఉన్నందున ఎట్లాగైనా చైనా ప్రాబల్యాన్ని తగ్గించాలని భావిస్తున్న అమెరికా ఉక్రేన్ ఖనిజ నిక్షేపాలను కోరుకుంటుంది. చైనా అరుదైన ఖనిజాల వెలికితీతలో 70% దాకా వాటాను కలిగి ఉండటం అమెరికాను కలవర పెడుతుంది. నిజానికి ఖనిజాల వెలికితీత నుండి వాటిని ఉపయోగంలోకి తెచ్చే ప్రాసెసింగ్ అంత సులభం కాదు! చైనా ఈ పనిలో నైపుణ్యం కలిగి ఉందన్నది కాదనలేని విషయం! చైనాపై ఆధారపడటాన్ని జీర్ణించుకోలేని అమెరికా ఈ ఖనిజాలపై కన్నేసింది. అరుదైన అత్యంత కీలక ఖనిజాల జాబితాల 30లో 21 రకాలు ఖనిజాలు ఉక్రెయిన్ భూభాగాలలో లేదా రష్యా ఆక్రమించిన భూభాగాలలో ఉన్నాయి. అమెరికాతో కొత్త స్నేహం చిగురిస్తున్న వేళ రష్యా ఖనిజాలను అమెరికా తీసుకోవడానికి అభ్యంతరం చెప్పటం లేదు!

క్రిస్టలైజ్ షీల్డ్ రూపంలో ఉన్నాయి. అట్లాగే అపార గ్రాఫైట్ నిల్వలుండటం వీటిని ఎలక్ట్రిక్ కార్ల తయారీలో ఉపయోగపడతాయి. అదే విధంగా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో లిథియం ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. ఈ లిథియం నిల్వలు ప్రపంచంలో అత్యధికంగా 3వంతు ఉక్రెయిన్ భూభాగాలలో ఉన్నాయి. టైటానియం నిల్వలు 7% వరకు ఉక్రెయిన్ వెలికి తీసేది. టైటానియం యుద్ధ విమానాలు, విద్యుత్ కేంద్రాల తయారీకి ప్రధాన ముడి సరుకుగా ఉంటుంది. 350 బిలియన్ డాలర్ల ఖనిజ నిల్వలు రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగంలోకి వెళ్ళాయి.

అరుదైన ఖనిజాలు:

స్కాండియమ్, వాయిట్రియమ్, లేంథనమ్, సీరియమ్, ప్రెసిడోనియమ్, నియోడైమియం, ప్రోమేథియం, సమారియం, యూరోపియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, హోల్మియం, ఎర్బియం, థోలియం, లుటెటియం లాంటి అరుదైన ఖనిజాలు ఉక్రెయిన్ భూభాగాలలో ఉన్నాయి.



అమృత్ తెలంగాణ
బ్యూరో ఇంచార్జ్ కేఎల్ రాములు,

# మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి : జిల్లా పాలనాధికారి రాజర్షి షా. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు, సంఘ నాయకులకు సూచించారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యం లో బుధవారం నిర్వహించిన డా,,బాబూ జగ్జీవన్ రాం, డా,, అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించి సన్నాహక సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి పాల్గొన్నారు. ఈ నెల ఏప్రిల్ 5 వ తేదీన బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి, ఎప్రిల్ 14 న 134 వ అంబేద్కర్ జయంతి నీ పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5 న బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి, , 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని , అందుకు సంబంధిత శాఖల అధికారులు మున్సిపల్, పంచాయితి , విద్యుత్, తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని ఆన్నారు. పోలీస్ శాఖ తరుపున గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేయాలని, బెల్ట్ షాపులను మూసివేయించాలని సూచించారు. వివిధ సంఘాల అభిప్రాయాల మేరకు సలహాలు, సూచనల ప్రకారం జయంతి కార్యక్రమాలు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ, మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్ధులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని అందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేయాలని ఆన్నారు. STU భవన్ లో జయంతి వేడుకల నిర్వహించనున్న సందర్భంగా వసతులు, భోజన సౌకర్యం, మజ్జిగ , తదితర సదుపాయాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, dsco సునీత, సంఘ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ శ్రీ రాజశ్రీ షా చేతుల మీదుగా తన క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరి అర్హతఅనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకుల సేవలను, ఇతర సౌకర్యాలను వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐడి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ సంగీత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉట్నూరు ప్రిన్సిపాల్ ఈ ప్రతాప్ సింగ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ జీ రఘు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రాంరంభం అయ్యిందని, సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గొంతెండిపోతోంది.. పట్టించుకోరా?

దేవరాపల్లి: అమృత్ తెలంగాణ: మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ శివారు కొత్తూరు, కెటిపాలెం గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమావరం స్థానిక గిరిజన మహిళలు కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు గ్రామాల్లో సుమారు 20 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, అయితే, రెండు గ్రామాల కుళాయిలకు తాగునీటిని సరఫరా చేసే పైపులైను నుంచి నీరు రాక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వేరొకరి పామాయిల్ తోటలో బోరు నీరు వదిలనప్పుడు అక్కడ నుంచి తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు.పామాయిల్ తోట రైతు నీరు వదలకపోతే, ఆరోజుకు ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు.

# భైంసా పట్టణం లో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పలు ఫిర్యాదులు స్వీకరణ.

## భరోసా సెంటర్ సిబ్బంది తో పలు కేసుల్లో కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ చేయటం జరిగింది...జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్.,







అమృత్ తెలంగాణ: నిర్మల్. పోలీస్.. మీ పోలీస్.. ఈ రోజు భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయం లో జిల్లా భరోసా సెంటర్ లో అనుభజ్ఞులైన కౌన్సిలర్స్ చేత కొన్ని కేసులలో క్షణికావేశంలో దూరంగా ఉంటున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి మనస్పర్థలు దూరం చేయటం జరిగింది, బాధిత కుటుంబ సభ్యులు చాలా హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రతి బుధవారం భరోసా సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉంటారు కాబట్టి అనుభవజ్ఞులైన కౌన్సిలర్ ల యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేసారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, మల్లేష్, భైంసా టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్, భైంసా రూరల్ ఎస్ఐ శంకర్, ప్రొబేషనరీ మహిళా ఎస్ఐ సుప్రియ, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దొరలు, భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. చివరి శ్వాస వరకు అణగారిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఇటువంటి గొప్ప యోధుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పోరాట యోధల చరిత్రను నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, కుల సంఘాల నాయకులు అమరవీని నర్సా గౌడ్, అనుముల భాస్కర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ పదవ తరగతి పరీక్షల చివరి రోజైన బుధవారం మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి పరుశురాం, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు , సిబ్బంది ఉన్నారు.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్

## వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి

## నియోజకవర్గ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

## సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,ఇరిగేషన్ అధికారులు,కమిటీల చైర్మెన్ లు



అంబేద్కర్ కోనసీమ జిల్లా :అమృత్ తెలంగాణ::పలనాడు జ్యోతి:లో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు.సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ: బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినంతమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాల నివేదికలను అందజేయాలన్నారు.

రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డిఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడి మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాకులతో వాయిదాలు వేసే ప్రభుత్వం కాదు – రంచనుగా పెన్షన్ ఇచ్చే కూటమి ప్రభుత్వం

## లొల్ల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



అంబేద్కర్ కోనసీమ జిల్లా : అమృత్ తెలంగాణ: వృద్ధులకు,వితంతువులకు ప్రతి నెలా ఒకటవ తేదీన ఆరంభించాలని వుండగా గత జగన్ ప్రభుత్వం సాకులతో వాయిదాలు వేసిన దాఖలాలు ఉన్నాయని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాకులు కాకుండా రంచనుగా పెన్షన్లు ఇస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆత్రేయపురం లొల్ల గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలా సాకులు చెప్పడం లేదని ఒకటవ తేదీన సెలవు రోజు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే ఈ నెలకు బ్యాంకులకు వరుసగా సెలవులు రావడంతో ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీ కి అడ్డు లేకుండా 29 వ తేదీనే పెన్షన్ల సొమ్మును ఆయా అధికారులకు అందించారని గుర్తుచేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని చెప్పారు.తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసమే పనిచేస్తోందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, లొల్ల రామం,కల్లూరి పుత్ర సాయిరాం, మెడిద సత్తిపండు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా గిరి గ్రామాలకు కరెంటు ఇవ్వండయ్యా..!



దేవరపల్లి (అనకాపల్లి) :అమృత్ తెలంగాణ: దేవరపల్లి మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు గ్రామాలైన కొక్కులబంద, జారురాయి కొత్త వలస పివిటిజి ఆదివాసీ గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం అదే గ్రామంలో గిరిజనులు అడ్డకాలు టోపీలు పెట్టుకొని మోకాళ్ళపై కూర్చోని చేతులు జోడించి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.టి. దొర నిరసనలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రామాలకు కరెంటు లేక పోవడం చాలా దుర్మార్గమైన పరిస్థితి అని అన్నారు. సుమారు రెండు గ్రామాలు కలిపి ఏడు కుటుంబాలుగా నివసిస్తున్నారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన 20 కుటుంబాలవారు నివసిస్తున్నారని అన్నారు. చదువుకునే పిల్లలు ఏడుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు ఫిర్యాదు చేసారని, విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన పాములు అడవి జంతువుల భయంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తమ గ్రామాలకు తాతలు మారినా ముత్తాతలు మారినా గిరిజన గ్రామ ప్రజల బతుకులు మారటం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ గిరి శిఖర గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లి తమ గిరిజన గ్రామాలకు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బోయిన రామన్న, పాలక అన్నయ్య, పాతబోయిన బుచ్చన్న, పాలి పెదగంగులు, పాలు సన్యాసిరావు, కొర్ర డోంబు, కిలో శివరాజ్ అదికసంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాస పథకంపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకునేందుకు సంబంధిత దరఖాస్తు పత్రాలు మండల ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు వారములకు సంబంధిత పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శాఖల వారీగా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులు ఎంచుకున్న స్వయం ఉపాధి ఐచ్ఛికాలను బట్టి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తుల గడువును పెంచారని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అనంతరం రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అభిలాష వినోద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, శంకర్, అంబాజీ, మోహన్ సింగ్, ఎసిడిపిఓ నాగలక్ష్మి, ఈడిఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల కుదింపు!




గుంటూరు అమృత్ తెలంగాణ: గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో సమూల మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నూతన మార్గదర్శకాల మేరకు అధికారులు నిర్వహించిన కసరత్తులో సచివాలయాల సంఖ్యను భారీగా కుదించాలని ప్రతిపాదించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో జిల్లాలోని సచివాలయాలను సగానికి సగం తగ్గించాలని ప్రణాళిక రూపొందించారు. గుంటూరు నగర పాలకసంస్థ పరిధిలో 206 వార్డు సచివాలయాలుండగా వీటిని 106కు కుదిస్తూ అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఏయే వార్డులు, ఏయే ప్రాంతాలు ఫలనా సచివాలయం పరిధిలో ఉంచాలో నిర్ధారిస్తూ మ్యాపింగ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఒక్కొ సచివాలయంలో 9 మంది ఉద్యోగులు ఉండేలా చూడాలని, మిగతా వారిని ఆయా శాఖల కార్యాలయాల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని ఇతర పట్టణాలు, మండల కేంద్రాల్లో కూడా సచివాలయల సంఖ్యను దాదాపు 30 శాతం వరకు తగ్గించనున్నారు. ప్రధానంగా గుంటూరుతో పాటు అన్ని మునిసిపాలిటీల్లో దాదాపు 40 నుంచి 50 శాతం వరకు తగ్గనున్నాయి. రెవెన్యూ గ్రామానికి ఒకటి యథాతథంగా కొనసాగుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1334 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిల్లో నాలుగేళ్ల క్రితం దాదాపు 14 వేల మంది ఉద్యోగులు నియమితులయ్యారు. వీరిలో దాదాపు నాలుగు వేల మంది వేర్వేరు ఉద్యోగాలకు వెళ్లిపోయారు. మరికొంత మంది దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల వ్యవస్థ ద్వారా పాలనా యంత్రాంగం ప్రజలకు బాగా చేరువైంది. గ్రామ సచివాయాల్లో 11 మంది, పట్టణ ప్రాంతాల్లో 10 మంది ఉద్యోగులను 2019లో నియమించారు. మొత్తం 35 శాఖల పరిధిలో 540 రకాల సేవలు అందిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయాల వ్యవస్థపై సమీక్ష చేసి పట్టణాలు, నగర ప్రాంతాల్లో 8 వేల మందికి ఒక సచివాలయం ఉండాలని, పెద్ద గ్రామాల్లో 5000 మందికి ఒక సచివాలయం ఉరడాలని ప్రతిపాదించారు. ప్రతి పంచాయతీలో సగటున ఒక సచివాలయం కొనసాగిస్తారు. మొత్తం ఎ, బి, సి కేటగిరిలో విభజించనున్నారు. ప్రతి సచివాలయంలో 9 మంది మంది ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎంత మంది ఉద్యోగులను సచివాలయాల్లో కొనసాగిస్తారు? ఎంత మందిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తారన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇంజినీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేసే వారికి కనీసం జూనియర్ ఇంజనీర్ స్థాయి హొదా ఇచ్చి వివిధ శాఖలలో ఖాళీగాఉన్న పోస్టులలో నియమించి జెఈ లేదా ఎఈ స్కేలు వర్తింప చేయాలని బీటెక్, బిఈ, ఎంటెక్ అర్హత కలిగిన వారు కోరుతున్నారు. అయితే మునిసిపాలిటీల పరిధిలో పనిచేసే శానిటరీ అసిస్టెంట్‌లు తమకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా నియమించాలని కోరుతున్నారు. ఇలా వారి విదార్హత ఆధారంగా ఆయా శాఖల్లో నియమించాలని కోరుతున్నారు. అంతేగాక ప్రస్తుతం ఖాళీల భర్తి కూడా చేపట్టలేదు. ఈనేపథ్యంలో ప్రభుత్వం చేసే మార్పుల వల్ల తమకు మేలు జరుగుతుందాఇబ్బందులు వస్తాయా అన్న సందేహాలు ఉద్యోగుల్లో ఏర్పడ్డాయి. గత మూడేళ్లుగా సచివాలయాల్లో ఏర్పడిన ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. 11 మంది ఉండాల్సిన సచివాయాల్లో ఐదారుగురు పనిచేస్తున్నారు. దీంతో మిగతా వారిపై పనిభారం పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో 10 మంది ఉండాల్సిన సచివాలయాలో ఆరేడు మంది ఉన్నారు. అదనపు విదార్హతలున్న వారు ఉన్నత చదువులు, పోటీ పరీక్షల కోసం ఇప్పటికే ఉద్యోగం వదులుకుని వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్న వాటిల్లోనే మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా రేషనలైజేషన్ ద్వారా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన చేశారని తెలిసింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరి వస్తారు. ఈవిధంగా జనాభా ప్రాతిపదికన కూడా మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పి కొట్టాలి : సిపిఎం నేత శీలం నారాయణరావు

చల్లపల్లి (కృష్ణా) అమృత్ తెలంగాణ: ప్రజలపై భారం వేసేలా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం సిద్ధపడిందని, స్మార్ట్ మీటర్ల బిగింపును తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో బుధవారం పార్టీ నేతలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న సెకీ విద్యుత్ ఒప్పందం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగల కొట్టండి అని పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి నేటి ప్రభుత్వ రంగం సిద్ధం చేయటం దుర్మార్గం అన్నారు. ప్రశ్నించడానికి రాజకీయాలలోకి వచ్చే నన్న పవన్ కళ్యాణ్ నోరు మెదకపోవటం పై ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతికర సెకీ ఒప్పందని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల విధానం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. లేని పక్షంలో మరో విద్యుత్ ఉద్యమానికి నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఈనెల 5వ తేదీన బింగినపల్లిలో మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం.

## టిడిపి సీనియర్ నాయకుడు పులి వీరప్రసాద్ యాదవ్.




సింగరాయకొండ. అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 2 ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న శివాలయం ప్రక్కన విష్ణాలయం ప్రాంగణంలో ఈనెల ఐదవ తేదీన ఉచిత మెగా మెడికల్ వైద్య శిబిరం నిర్వహించబోతున్నట్లు బుధవారం నాడు ప్రకాశం జిల్లా కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు పులి వీరప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బింగినపల్లి గ్రామంలో ఈనెల 5వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబోతున్నట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి విజయవాడ హైదరాబాదు గుంటూరు జిల్లాల నుంచి జిల్లాల వైద్య నిపుణులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొనబోతున్నట్లు పులి వీరప్రసాద్ యాదవ్ తెలిపారు అంతేకాకుండా రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ అదేవిధంగా స్థానికుడు వైద్యుడు ఆంకాలజిస్ట్ డాక్టర్ నూకసాని సుబ్బారావు యాదవ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా వారి ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు పులి వీరప్రసాద్ యాదవ్ తెలిపారు ఒక్క బింగినపల్లి గ్రామపంచాయతీ ప్రజలే కాకుండా సింగరాయకొండ మండలం పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో ఉండే ప్రజలు ఈనెల 5వ తేదీన బింగినపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరంలో పాల్గొని వారి వారి ఆరోగ్య రీత్యా విషయాలపై సంబంధిత వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా అలాగే వైద్యంతో పాటు ఆపరేషన్లు మెడిసిన్ ఉచితముగా పంపిణీ చేయనట్లు పులి వీర ప్రసాద్ యాదవ్ ప్రజలకు తెలియజేస్తున్నారు అదేవిధంగా కనివిని ఎరుగని రీతిలో బింగినపల్లి గ్రామంలో ఈ మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడమే కాకుండా ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు రోగులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించడం జరుగుతుందని పులి వీరప్రసాద్ యాదవ్ ప్రజలకు తెలియజేస్తున్నారు ఈ మెగా మెడికల్ ఉచిత వైద్య శిబిరం ఈనెల 5వ తేదీన బింగినపల్లి గ్రామంలో నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరంలో పాల్గొని వారి వారి ఆరోగ్య విషయాలపై సంబంధిత వైద్యులతో మాట్లాడి ఉచితంగా మెడిసిన్ ఆపరేషన్లు ఉచితముగా చేయనున్నట్లు పులి వీర ప్రసాద్ యాదవ్ తెలిపారు ఏది ఏమైనప్పటికీ ఈ మెగా మెడికల్ వైద్య శిబిరానికి వైద్యశాస్త్రానికి పితామహులు చెరకులు అయినటువంటి వైద్యులు ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 11 మంది డాక్టర్లకు పైగానే ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు టిడిపి సీనియర్ నాయకుడు కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ పులి వీర ప్రసాద్ యాదవ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు ఈ మెగా ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులేని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు

## భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి

తిరుపతి :అమృత్ తెలంగాణ: నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హెూటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్




పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ పొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోంది క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!



దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్షియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ఫ్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్ళు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది. ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మధ్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

## సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!



సికందర్ స్టార్లు సల్మాన్– రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్– రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్తావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్ పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.






## ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com